తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
3 ఫిబ్రవరి 2025
పేజీలు : 08
Follow :



మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు వస్తున్నాయి, మల్కాజిగిరి చౌరస్తాలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని ఓ వ్యక్తి నిబంధనలు తుంగలో తొక్కి ఎలాంటి సెట్ బ్యాక్‌లు, వాహనాల పార్కింగ్ కు స్థలం లేకుండా కమర్షియల్ భవనం నిర్మిస్తున్నారని స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే లేడని మండిపడ్డారు. నిర్మాణదారుడికి రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి కావడంతో పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.



# అక్రమ నిర్మాణాలపై మౌనమెందుకో!



## నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు

- చోద్యం చూస్తున్న అధికారులు
- డిప్యూటీ సిటీ ప్లానర్ మీనమేషాలు

నిత్యం రద్దీగా ఉండే రహదారిపై వాణిజ్య భవనం పూర్తయితే వాహనాలకు పార్కింగ్ లేక మరిన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయని స్థానికులు వాపోతున్నారు.సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొట్టి క్రింది స్థాయి సిబ్బంది చైన్ మెన్‌లు , సెక్షన్ అధికారి అక్రమ సంపాదనకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి సంగీత ఇద్దరు ప్రైవేటు వ్యక్తులకు జీతాలు ఇస్తూ నిర్మాణం పూర్తి కావస్తున్న భవనాలకు అనుమతులు ఇస్తూ,సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి వారిని భయపెట్టి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అక్రమ నిర్మాణాలు,అనుమతులు లేని భవన నిర్మాణాలు,అదనపు అంతస్తులకు కేరాఫ్ అడ్రస్ గా మల్కాజిగిరి సర్కిల్ ముందువరుసలో ఉంటుంది. కాకతీయ నగర్ రోడ్ నెంబర్ 9లో స్టిల్ టు అనుమతులు తీసుకొని అదనంగా రెండు ఫ్లోర్లు నిర్మిస్తున్నాడు. విష్ణుపురి ఎక్స్ టెన్షన్, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్‌లో ఓ వ్యక్తి ఎలాంటి సెట్ బ్యాక్‌లు లేకుండా అదనపు అంతస్తు,

మల్కాజిగిరి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :

లోపలి పేజిలో

## పట్టణం నుండి పల్లె
# చెరువులోకి మురుగు నీరు

- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- అధికారుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటిలోని వివిధ కాలనీల నుండి బయటికి వెళ్లే మురుగు నీటినీ గతం నుండి పట్టణానికి ఆనుకొని ఉన్న జానమ్మ చెరువులోకి వదిలేవారు పెద్ద ఎత్తున వర్షలు పడినప్పుడు చెరువు నిండి అలుగు ద్వారా వర్షం నీరుతో పాటు మురుగు నిరు బయటకు వెళ్లిపోయేది కానీ ప్రస్తుతం షాద్ నగర్ పట్టణంలోనీ వివిధ కాలనీల ద్వారా సిఎస్కే వెంచర్ నుండి నందిగామ మండలం అప్పారెడ్డిగూడా గ్రామ శివారులో ఉన్న చెరువులోకి పోయే విధంగా దారి మళ్లించారు.

# కార్పొరేట్ అనుకూల బడ్జెట్

- బడ్జెట్లో కార్మికులు, వ్యవసాయ కార్మికులు రైతు ప్రయోజనాలకు మొండి చేయి
- సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- యాచారంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



# అక్రమ నిర్మాణాలకు అంతేది?



## ప్రత్యేక అధికారుల పాలనలోనైనా అరికట్టేనా?

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులతో పాటు ఇటీవల కలిపిన నాలుగు గ్రామాల్లోనూ అనుమతుల్లేని నిర్మాణాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రజలు ఈ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా, మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. సరైన టౌన్ ప్లానింగ్ అధికారులు లేకపోవడం, కిందిస్థాయి సిబ్బంది తమ ఇష్టానుసారం వ్యవహరించడమే అక్రమ నిర్మాణాలు పెరగడానికి కారణమని స్థానికులు విమర్శిస్తున్నారు.

అబ్దుల్లాపూర్మెట్, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) :

- క్రిందిస్థాయి సిబ్బంది చేతివాటం
- పూర్తిస్థాయి టౌన్ ప్లానింగ్ అధికారులను
- నియమించాలని స్థానికుల వేడుకోలు



లోపలి పేజిలో

### బాలిక పరిపూర్ణంగా ఎదిగినప్పుడే

# సమాజం మనగూడ సాధ్యం : మంత్రి శ్రీధర్ బాబు






**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 (జనంసాక్షి) :** సమాజంలో సగభాగమైన మహిళలకు మరో కోనమైన బాలిక స్వేచ్ఛగా, పరిపూర్ణంగా ఎదగగలిగినప్పుడే నవ సమాజ స్థాపన, సమాజ మనుగడ సాధ్యపడుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ పరిధి గచ్చిబౌలి స్టేడియంలో సేవా భారతి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన '5కె, 10కె, 21కె రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' కార్యక్రమంలో రాష్ట్ర ప్రజాపద్దుల చైర్మన్ అరికపూడి గాంధీతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, పిఎసి చైర్మన్ ఆరెకపూడి మాట్లాడుతూ సేవా భారతి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిర్వహించిన 5కె, 10కె, 21కె రన్ ఫర్ గర్ల్ చైల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని, అభినందనీయమని అన్నారు. ఔత్సాహికులు సైతం అధికసంఖ్యలో పాల్గొనడం శుభపరిణామం అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలపట్ల కొందరు వ్యవహరిస్తున్న తీరు ఆమోదయోగ్యం కాదని, మహిళలకు ప్రతిరూపమైన బాలికలను సంరక్షించాలని, బాలికల ఉన్నతే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు సాగాలన్నారు. బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మహిళల పట్ల వివక్ష పూర్తిగా తొలగిపోయి అన్ని రంగాలలో రాణించడం ద్వారా వారు ఆర్థిక సాధికారతను సాధించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాలలో సమానమని నిరూపిస్తున్నారని, ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో మరింతగా రాణించడం ద్వారా భవిష్యత్ నాయకత్వాన్ని వారి చేతుల్లోకి తీసుకోగలిగిన రోజున తెలంగాణ రాష్ట్రం తద్వారా భారతదేశం ప్రపంచ పటంపై మరింత సగర్వంగా తలెత్తుకుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి అవగహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సేవాభారతి ఎంతోమంది సామాజికవేత్తలకు, మహిళా సంఘాల ప్రతినిధులకు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలవడం జరిగిందన్నారు. ఈ రన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనీయులని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఉరుకులు, పరుగుల జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరమని, అందుకు ఈ రన్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్ కార్యక్రమంలో వృద్ధులు, యువత, చిన్న పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ కోచింగ్ సెంటర్ నిర్వహకురాలు బాల లత, సేవా భారతి నిర్వాహకులు ఉష, సునీత తదితరులు పాల్గొనడం జరిగినది.

# కళలు, సంస్కృతి, వారసత్వం మహా వేడుక 'రామాయణ కల్పవృక్షం'



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :**
ఇది ఉత్సవం.. మహా ఉత్సవం, మహాకావ్యం రామాయణాన్ని ఘనంగా చాటిన మహొూత్సవం. 'రామాయణ కల్పవృక్షం' పేరుతో మూడు రోజుల ఈ ఉత్సవంలో మహాకావ్యం రామాయణాన్ని సంగీతం, నృత్యం, కథనం, చర్చల ద్వారా జనబాహుళ్యంలోకి తీసుకెళ్లారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ వేడుక సంవత్సరానికి ఒక్కసారి జరిగే అత్యంత ప్రతిష్టాత్మక సంబరంగా మారింది. దేశవ్యాప్తంగా కళాకారులు, పండితులు, ప్రేక్షకులు అపూర్వమైన అనుభూతిని పొందారు. ఈ ఉత్సవాన్ని లోక్సభ సభ్యులు తేజస్వీ సూర్య ప్రారంభించారు. రామాయణం నేటి సమాజానికి గల సంబంధాలను వివరించారు. మన సంస్కృతి, కళలను ఆదరించడం ఎంత అవసరమో? తెలియజేస్తూ.. తన జీవిత అనుభవాల ద్వారా రామాయణంలోని అంశాలు ప్రస్తుత పరిస్థితులకు ఎలా వర్తిస్తాయో హృద్యంగా వివరించారు.
ప్రారంభంలో ప్రీతి గోపాలన్ దేశ్ముఖ్ నేతృత్వంలో స్వర్ణం సంగీత పాఠశాల పిల్లల సంగీత కార్యక్రమం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం శంకరానంద కళాక్షేత్రం ప్రదర్శించిన 'తక్కువేమి మనకు' నృత్యనాటిక విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ నాట్య కళాకారిణి డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ దీన్ని రూపొందించారు. భక్త రామదాసు రచించిన పద్యాలతో మహా విష్ణువు దశావతారాలను ఈ నృత్య రూపకంలో అద్భుతంగా ప్రదర్శించారు. రాత్రి సమయానికి విశాఖ హరి హరికథ ప్రదర్శన 'రామాయణం - శాశ్వత జీవ వృక్షం' అనే శీర్షికతో అబ్బురపరిచింది. తమిళం (కంబ రామాయణం), తెలుగు (మొల్ల రామాయణం), థాయిలాండ్, లావోస్ దేశాల్లో ప్రాచుర్యం పొందిన ఎనిమిది భిన్న రామాయణ గాథలను కథామృతంగా మలిచి, ప్రాచీన కథల శక్తిని తెలియజేశారు.



### కొమరవెల్లి మల్లికార్జున స్వామిని తన అనుచరులతో కలిసి దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి ఆలయంలో ఆదివారం నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, నీరటీ రాజు, మాజీ కౌన్సిలర్లు సంజయ్ యాదవ్, మేకల వెంకటేష్, సీనియర్ నాయకులు నందు, ,సుధాకర్ గౌడ్,సురేష్ ,వేమ గౌడ్ ,జ్ఞానేశ్వర్ యాదవ్, ,నగేష్ యాదవ్,శ్రీధర్ యాదవ్ ,కిరణ్ యాదవ్, మహేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, మెరుగు సురేష్ , జంగయ్య యాదవ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణం



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :**
మల్కాజిగిరి శ్రీకృష్ణ యాదవ్ సంగం ఆధ్వర్యంలో ఆదివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ మల్లన్న స్వామి ఆలయంలో మల్లన్న స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు బోనాల సమర్పణ గొలుసులు తెంపుట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు వారికి శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై మౌనమెందుకో



పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నాడని స్థానికులు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. చిన్నపాటి నిర్మాణాలను అడ్డుకునే అధికారులు, నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న నిర్మాణాల పట్ల ఎందుకు స్పందించడం లేదు, అక్రమ నిర్మాణదారులు ఇచ్చే ముడుపులు తీసుకొని మౌనంగా ఉంటున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్ అక్రమ నిర్మాణాల పట్ల స్పందించకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు సర్కిల్ పరిధిలో జరుగుతున్న వందకు పైగా అక్రమ నిర్మాణాలకు సోకాజ్ నోటీసులు జారీ చేశారు. వీటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇవేగాక ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళని అక్రమ నిర్మాణాలు కోకొల్లలు. సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అంతేది



**అధికారుల అలక్ష్యం - పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు:**
టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇద్దరు అధికారులను నాలుగు రోజులు చొప్పున విధులు నిర్వహించాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా, వారు హాజరుకావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక అక్రమ నిర్మాణాలకు అవకాశమొస్తోంది.మున్సిపాలిటీ పరిధిలోని 19, 20, 21, 22, 24వ వార్డుల్లో అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టినట్టు సమాచారం. వీటిని అరికట్టాల్సిన కిందిస్థాయి సిబ్బంది అనేక మార్గాల్లో రాజీకి సిద్ధమవుతూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికుల ఆరోపణలు ఉన్నాయి.

**ప్రత్యేక అధికారుల నియామకంతోనే పరిష్కారం?**
ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రత్యేక అధికారులను నియమించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని అక్రమ నిర్మాణాల వల్ల కోల్పోవడం జరుగుతోందని, వెంటనే చర్యలు తీసుకుని టౌన్ ప్లానింగ్ శాఖను సమర్థంగా నిర్వహించాలని కోరుతున్నారు.

## నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు

# కార్మిక చట్ట ప్రకారం వేతనాలు చెల్లించాలి



**కార్మికులను మోసం చేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలి.**
**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.**

**శంషాబాద్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభను మండల కార్యదర్శి నర్రగిరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలి. ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న మైగ్రేడ్ లేబరును తక్కువ వేతనాలు ఇచ్చి పని చేయించుకుంటూ కార్మికులను ఆర్థికంగా దోపిడీకి గురి చేస్తున్నా యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆయన మండిపడ్డారు. లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బయోమెట్రిక్ విధానం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు తక్షణమే దానిని మార్చాలి. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందు యాదవ్, ప్రసాద్, నరసింహారెడ్డి, రాజు, నరేష్ నాయక్, బండి నరసింహ పాల్గొన్నారు.

# బిజెపి పార్టీని మల్లన్న స్వామి ఆశీర్వదించాలి

## బిజెపి నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి



శంషాబాద్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : శంషాబాద్ మున్సిపాలిటీలోని సిద్ధింతు లో నిర్వహించిన మల్లన్న కళ్యాణోత్సవంలో బిజెపి నాయకులతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ బాధల నుంచి తెలంగాణ ప్రజలను కాపాడాలని వేడుకున్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీని మల్లన్న స్వామి ఆశీర్వదించి భారీ మెజార్టీ సాధించాలన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో మైనర్ డ్రైవింగ్‌లపై కేసులు నమోదు



రాజేంద్రనగర్,ఫిబ్రవరి2(జనం సాక్షి) : మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారితోపాటు వాహన రిజిస్ట్రేషన్ యజమానిపై కలిపి చట్టపరమైన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని రాజేంద్రనగర్ ఏసిపి బాలాజీ, ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ లు పేర్కొన్నారు. ఆదివారం మైనర్లు ద్విచక్ర వాహనాల పై రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆరాంఘర్ పిడిపి, అత్తాపూర్ ప్రాంతాలలో ట్రాఫిక్ ఉల్లంఘనలు మైనర్ డ్రైవింగ్ చేస్తూ ,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సిగ్నల్ జంపింగ్, ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనల పై ప్రత్యేక డ్రైవ్ లో 10 మంది మైనర్ డ్రైవింగ్ కేసులు, 20 డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కేసులు నమోదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లు కు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు కొన్ని తెచ్చుకోవద్దని,18 సంవత్సరాలు నిండిన వారందరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండి హెల్మెట్ ధరించి నిబంధన ప్రకారం డ్రైవింగ్ చేయాలని వారు సూచించారు.

# కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య

బొంరాస్ పేట, ఫిబ్రవరి 2 (జనం సాక్షి): కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య అన్నారు.దుద్యాల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బుస చంద్రయ్య మాట్లాడుతూ బడ్జెట్లో కార్మిక, వ్యవసాయ విద్య వైద్య రంగాలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపారని,ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వ బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించారు లేదని విమర్శించారు.ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ సవరించి తగిన స్థాయిలో అన్ని రంగాలకు న్యాయబద్ధంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో దశరథ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లయ్య, నర్సింలు, వెంకటయ్య, తిరుమలయ్య, అంజయ్య, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డింపుల్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : కాకతీయ నగర్‌లోని డింపుల్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, మల్కాజ్‌గిరి సామాజిక నాయకుడు మండల్ రాధాకృష్ణ యాదవ్, ఇతర ప్రముఖులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ,కేవలం ఒకటిన్నర సంవత్సరంలోనే 100 మందికి పైగా విద్యార్థులతో వేగంగా పాఠశాల అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. పాఠశాలలో ప్లే గ్రూప్, నర్సరీ,ఎల్కేజీ యూకేజీ తరగతులతో అత్యంత శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బృందం తో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. బాల్య విద్య పట్ల ఉపాధ్యాయులకున్న నిబద్ధత, మనస్తత్వ శాస్త్రంలో వారికున్న నైపుణ్యం పాఠశాల యొక్క పోషణ వాతావరణాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.అనంతరం ప్రిన్సిపల్ దివ్య రాజ్ ఆటిస్టిక్ పిల్లల చిన్న బ్యాచ్ కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఇది వారిని సాధారణ పాఠశాలకు వెళ్లడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆటపాటలు వేషధరణ ఆహుతులను ఆకట్టుకున్నాయి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## వికారాబాద్ నియోజకవర్గానికి

# 4.50 కోట్ల ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు






- మేకవనంపల్లి లో నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభం
- జిల్లా దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు

మోమిన్ పేట ఫిబ్రవరి 02( జనం సాక్షి) : మారుమూల గ్రామాలను అభివృద్ధికి పరిచేందుకే భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో కేంద్రం నిధుల నుంచి మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట్ మండలంలోని మేకవనం పల్లి గ్రామ సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కో ఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు "వడ్ల నందు", డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ఆశిరెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జేకేయంఆర్ ఫౌండర్ రాములు, మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు భుజంగరెడ్డి, మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మోమిన్ పెట్ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి, జే.సంగారెడ్డి, విట్టల స్వామి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, శ్రీశైలం గౌడ్, బిజెపి ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, ప్యాట శంకర్, జి యాదగిరి, రాములు, పి.నితీష్ రెడ్డి, కే.సంతోష్ రెడ్డి, కే. శ్రీనివాస్,జె.వెంకట్ గౌడ్,వి.సంతోష్ కుమార్, కోట్పల్లి శ్రీనివాస్, టి. సుభాష్ గౌడ్,జై. కిరణ్ కుమార్, జి మహేష్, న్.రాజేష్, జె కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే శారీరదృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత




- క్రీడల్లో గెలుపోటములు సహజం
- ఆర్టీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

తాండూరు ఫిబ్రవరి 2(జనంసాక్షి) : క్రీడలతోనే శారీర దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆర్టీఓఎల్ సీఈవో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూరు మండలం కరణ్‌కోట్‌లో డాక్టర్ వికాస్ స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంతో పాటు, సహనాన్ని, టీమ్ వర్క్‌ను, క్రమశిక్షణను నేర్పిస్తాయన్నారు.ఈ పోటీల్లో విజేతలైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ పోటీలను అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులకు నా హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. క్రీడలు కేవలం గెలుపోటముల కోసం కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఉపయోగ పడతాయన్నారు. అందరూ క్రీడలను ప్రోత్సహించి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# వేధింపులు తాళలేక గృహిణి ఆత్మహత్య



ఉప్పల్ ఫిబ్రవరి 02 (జనం సాక్షి): చిలుకనగర్‌లో వరకట్న వేధింపులతో గృహిణి రవళి (25) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకెళ్తే యాదాద్రి జిల్లా గుండాల మండలం సీతా రాం పురానికి చెందిన రవళి ఇదే జిల్లాలోని మోత్కూరు మండలం పాటిమట్లకు చెందిన బోర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి తో 2019లో వివాహమైంది. కొద్ది రోజులు హైదరాబాద్ పఠాన్ చెరువు నివాసం ఉన్న వీరు ప్రస్తుతం ఉప్పల్ చిల్కానగర్ లో నివాసం ఉంటున్నారు. రవళి ది ముమ్మాటికీ వేధింపులే కారణమని కుటుంబీకులు తెలిపారు. ఈ విషయం పైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



మోమిన్ పేట ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : మండలం టేకులపల్లి మాజీ ఎంపిటిసి మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సోదరుడి నూతన గృహప్రవేశానికి, పిల్లల పుట్టుపంచెలు కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మోమిన్ పేట్ మండల పార్టీ అధ్యక్షులు డి వెంకట్ పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు వేణుగోపాల్ రెడ్డిమాజీ కౌన్సిలర్ గోపాల్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ శ్రీ రాములు,కృష్ణ రెడ్డి మోమిన్ పేట్ మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుపతిరెడ్డి నాయకులు వెల్చాల్ ప్రతాప్ రెడ్డి, బిచ్చన్న,అనూప్ రెడ్డి,వీరేశం, శేఖర్ పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 7న లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్

కొడంగల్ ఫిబ్రవరి 02 (జనం సాక్షి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్షల డప్పులు, వేల గొంతుల మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమ శేఖర్ పిలుపునిచ్చారు. కొడంగల్ పట్టణ కేంద్రంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాలు కొడంగల్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చి లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దాము మాదిగ, దస్తప్ప మాదిగ,అశోక్ మాదిగ ఉన్నారు.

## డిఫెన్స్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



**హయత్ నగర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి)** : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలుసుకున్నారు. కాలనీలో ఉన్నటువంటి పార్క్‌లో చెట్లు, చెత్తాచెదారం ఉండడంతో పాములు, విష పురుగులు తిరుగుతూ ప్రమాదంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. కాలనీలో పలుచోట్ల సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్లన్నీ బుడదగా మారి కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. కాలనీలో సరిపడా విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రివేళలా మహిళలు, చిన్నపిల్లలు ఇళ్లలో నుంచి బయటకు రావటానికి భయపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ సమస్యల పైన స్పందించి, పటిష్టమైన ప్రణాళికతో దశలవారీగా కాలనీలో ఉన్నటువంటి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానాని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సత్తి రెడ్డి, రవికుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్వామి గౌడ్, మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీధర్, శాంతన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస నిలయం సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్



**హయత్ నగర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి)** :హయత్ నగర్ డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీ శ్రీ శ్రీనివాస నిలయం అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వారు ఏర్పాటు చేసినా సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా నవజీవన్ రెడ్డి సమావేశంలో పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్ సదుపాయం, స్ట్రీట్ లైట్స్, మంచి నీటి సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి మంచినీటి సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కొద్ది రోజులలో సిసి రోడ్డు నిర్మాణం చేపడతానని శ్రీ శ్రీనివాస నిలయం నివాసులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో శ్రీ శ్రీనివాస నిలయం అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్ రావు, అరుణేందర్, రాకేష్ రెడ్డి, శశాంక్, శ్రీకాంత్, సత్యనారాయణ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

◆ కాంగ్రెస్ నాయకులు, బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి)** :అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం తాండూరు పట్టణం నెహ్రూ గంజ్ మర్రిచెట్టు కూడలిలో కోలువుదిరీన రక్త మైసమ్మ జాతర ఉత్సవాలలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, బివిజి ఫౌండేషన్ వ్యవస్థాప కులు డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ పట్టణ వ్యాపార వేత్త లను మరియు ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలు పటిస్తూ తలపెట్టిన కార్యక్రమాల్లో విజయం సాధించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,యువకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేడు యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 2 (జనంసాక్షి)**: దుద్యాల మండలం ఆలేడు గ్రామంలో అఖిలభారత యాదవ మహాసభ సంఘం గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గ్రామ అధ్యక్షులుగా శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ యాదవ్ ,ఉపాధ్యక్షులుగా వెంకటేశ్ యాదవ్ ,ఆంజనేయులు యాదవ్, కోశాధికారిగా మల్లేష్ యాదవ్, కార్యదర్శిగా రాములు యాదవ్, మోహన్ యాదవ్ తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత యాదవ మహాసభ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జింకల యాదయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్, మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, ప్రభాకర్ యాదవ్ ,కిష్టప్ప యాదవ్, రాములు యాదవ్ ,మల్లప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధికి ప్రజల సహకారం కీలకం



**అబ్దుల్లాపూర్మెట్, ఫిబ్రవరి 2(జనంసాక్షి):** పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో కీలకమని మాజీ కౌన్సిలర్లు సిద్ధాంకి కృష్ణారెడ్డి, పసుల రాజేందర్ ముదిరాజ్ తెలిపారు. శిల్పి ఎన్‌క్లేవ్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిలర్ల వీడ్కోలు సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి కొనసాగుతుందని, తమ హయాంలో మున్సిపాలిటీలోని పలు కాలనీలకు కోట్ల రూపాయల నిధులు కేటాయించామని తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రత్యేకంగా మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డుకు రూ. 2 కోట్ల నిధులు కేటాయించారని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలకు నిధుల కేటాయింపు సరిగా జరగకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుత ప్రభుత్వం మున్సిపాలిటీకి సంబంధించి నిధులను విడుదల చేయడంతో అభివృద్ధి వేగవంతమైందని వివరించారు. 23వ వార్డులోని శిల్పి ఎన్‌క్లేవ్ కాలనీలో కమిటీ హాల్, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరయ్యాయని, అలాగే లక్ష్మారెడ్డి పాలెం పరిధిలోని పలు కాలనీల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించామని కౌన్సిలర్లు వెల్లడించారు. గత ప్రభుత్వం విస్మరించిన అభివృద్ధి పనులను తమ హయాంలో పూర్తి చేశామని అన్నారు.

**కౌన్సిలర్లకు సన్మానం:**

కౌన్సిలర్ల అభివృద్ధి కృషికి సంఘటితమైన సంఘాలు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదిగి తమ కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొమ్మిడిక అల్వాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి పాలెం సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పోరెడ్డి మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సురేష్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు చౌదరి రెడ్డి, ఉపాధ్యక్షులు మేక మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి బండ, చీఫ్ అడ్వైజర్ వీరారెడ్డి, సెక్రటరీ శేఖర్ రెడ్డి పాల్వాయి, జాయింట్ సెక్రెటరీలు వెంకట్ రెడ్డి, నర్సింహారెడ్డి దేవరపల్లి, ట్రెజరర్లు నరేష్, లింగారెడ్డి తాటికొండ, కాలనీ సభ్యులు బత్తిని నరసింహ, ధనుంజయ, గుడిబండ్ల గోవింద్ రెడ్డి, కొమురెల్లి కలెందర్ రెడ్డి, రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పూర్ణచందర్, ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నీరుద్యోగులకు సువర్ణ అవకాశం

◆ ప్రతిఒక్క నిరుద్యోగ యువతి, యువకులు తరలివచ్చి ఉద్యోగం సాదించండి. పల్లె గోపాల్ గౌడ్



**ఇబ్రహీంపట్నం,పీబ్రవరి2 (జనంసాక్షి)** :నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ జాబ్ మేళా సువర్ణ అవకాశం కల్పిస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజా సేవకుడు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు.ఆదివారం రోజున రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు 200 పైగా యువతి,యువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు. కొంగరకలాన్ లోని కలెక్టర్ రేట్ కార్యాలయం సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ చేస్తున్న ఫాక్స్ కాన్ కంపెనీలో పదవ తరగతి ఆపై చదివిన ప్రతి ఒక్కయువతీ ,యువకులకు ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు ఫాక్స్ కాన్ కంపెనీ యాజమాన్యంను కోరగా వెంటనే స్పదించి ఇలాంటి జాబ్ మేళాకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని పల్లె గోపాల్ గౌడ్ అన్నారు.దాదాపు ఈ కంపెనీలో ఇంకా పదివేలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్క నిరుద్యోగి వచ్చి ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగం సాధించాలని కోరారు.ఈ జాబ్ మేళా ఇంకా కొనసాగుతూనే ఉంటుందని మండల వారిగా జాబ్ మేళాలు కొనసాగుతాయని అన్నారు.ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మొదటి ప్రాధాన్యత ఉంటుందని జీతంతో పాటు భోజనం, ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం అదనంగా ఉందని ఇలాంటి ఉన్న కంపిని మన ప్రాంతానికి రావడం మా ప్రాంత యువతీ యువకుల అదృష్టమని ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్న పాక్స్ ఖాన్ కంపిని యజమాన్యంకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్ సిబ్బంది శ్రీకాంత్, వినయ్, సందీప్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# గ్యారాల శ్రీనివాస్ గౌడ్‌కు ఘన వీడ్కోలు

**అబ్దుల్లాపూర్మెట్, ఫిబ్రవరి 2(జనంసాక్షి):**పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలి టీలోని 1వ వార్డు కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ పదవీ కాలం ముగిసిన సందర్భంగా స్థానికంగా ఘనంగా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, ఆయన అందించిన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, శ్రీనివాస్ గౌడ్ తన పదవీ కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి వార్డును నూతన దిశలో అభివృద్ధి పరచారని తెలిపారు. రహదారుల విస్తరణ, వీధి లైట్లు, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదల, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలకు వెంటనే స్పందించే నేతగా ఆయన ప్రజాదరణ పొందారని స్థానికులు అన్నారు.శ్రీనివాస్ గౌడ్ చేసిన సేవలను గుర్తిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులకు ఎదిగి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూదాన్ కాలనీ మాజి అధ్యక్షుడు షేక్ లాల్ మహ మ్మద్, రాళ్ల బండి భాస్కరాచారి, మహేశ్వరం శ్రీనివాస్ చారి, సము ద్రాల సుధాకర్, షేక్ సయ్యద్ పాష, బొడ్డుపల్లి శ్రీనివాస్ చారి, నారమండ్ల రాము, షేక్ నిరంజన్ వలి, చిలక రాజు సురేష్, పొలిమేర కొండారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

◆ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో మంజూరైన సిఎంఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ

**తలకొండపల్లి ఫిబ్రవరి 02(జనంసాక్షి):** అనారోగ్యాల పాలై ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు వైద్యాన్ని అందించే ముఖ్యమంత్రి సహాయనిధి,ఒక వరం లాంటిదని చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కాగుల యాదయ్య,కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చోరువతో మంజూరైన సిఎంఆర్ ఎఫ్,రూ,37,500,చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం బాధితునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి,కాగుల కుమార్ యాదవ్,యాదయ్య,కాలూరి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



### గచ్చిబౌలి పబ్ కాల్పుల ఘటన నిందితుడి

# విచారణలో విస్తుగొలుపుతున్న వాస్తవాలు

- మూడు కంట్రీమేడ్ తుపాకులు లభ్యం
- 451 రౌండ్‌ల బుల్లెట్లు స్వాధీనం
- 80 కేసులలో నిందితుడు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధి ప్రిజం పబ్ లో శనివారం సాయంత్రం చోటు చేసుకున్న కాల్పుల ఘటన నిందితుడు బత్తుల ప్రభాకర్ అలియాస్ రాజు(30)ని దర్యాప్తులో భాగంగా సైబరాబాద్ పోలీస్ అధికారులు విచారిస్తున్న సమయంలో అనేక సంచలన విష యాలు బయటకు వస్తున్నాయని తెలుస్తుంది. నిందితుడు 2013 నుండి దొంగతనాలను ప్రవృత్తిగా మార్చుకున్నాడని, చిత్తూరు జిల్లా వడ్డేపల్లి ఇరికిపెంట ప్రాంతానికి చెందిన ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్లో 12 కేసులలో నిందితుడిగా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 5, హైదరాబాద్ పరిధిలో ఒకటి, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 2, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట పరిధిలో ఒక్కొక్క కేసు నమోదయి ఉన్నట్టు పోలీసులు వివరించారు. మొత్తం ఇతను 80 కేసులలో నిందితుడుగా ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. 2020లో ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం పరిధిలో అరెస్టు కాగా 2022 లో పోలీసుల కస్టడీ నుండి తప్పించుకున్నట్టు పోలీస్ అధికారులు తెలిపారు. బత్తుల ప్రభాకర్ వద్ద నుండి మూడు కంట్రీ మేడ్ తుపాకులు, 6 మ్యాగ్జిన్ లు, 451 రౌండ్ల 7.6 ఎంఎం బుల్లెట్లు, 2 ఫైర్డ్ ఎంప్టీ క్యాట్రిడ్జిలు, 62 వేల రూపాయల నగదు, ఒక మొబైల్ ఫోన్, ఒక ఐరన్ రాడ్, ఐరన్ ఎలక్ట్రిక్ కట్టర్, 3 స్క్రూ డ్రైవర్లు, 1 కటింగ్ ప్లయర్, 1 టార్చ్ లైట్, 2 జతల హ్యాండ్ గ్లోవ్స్, 2 కాలేజీ బ్యాగులు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ జి. వినీత్ తెలిపారు. కేసును సవాల్ గా తీసుకొని చాకచక్యంగా పరిష్కరించినందుకు సైబరాబాద్ క్రైమ్స్ విభాగం డిసిపి కె. నరసింహ, ఏసిపి శశాంక్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు హబీబుల్లా, సంజీవ్, ఎ. ప్రశాంత్, పి. రాజేష్, ఇతర సిసిఎస్ పోలీస్ అధికారులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ప్రత్యేకంగా అభినందించారు.

### యువత స్వయం ఉపాధి

## నిర్ణయం అభినందనీయం

ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.

తాండూరు ఫిబ్రవరి 2(జనంసాక్షి) యువత స్వయం ఉపాధి నిర్ణయం అభినందనీయమని ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో నూతన ఇరానీ చాయ్ (ఇరానీ డ్యూడ్) ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందాలని మనసారా ఆశీర్వదించారు. తన సొంత కాళ్లపై నిలదొక్కుకునేందుకు ఇరానీ చాయ్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా యజమాని రవీందర్ యాదవ్ కి శుభాభినందనలు తెలిపారు.

### రక్త మైసమ్మ చల్లని చూపులు

# నిరంతరం పట్టణ ప్రజలపై ఉండాలి

### తెలంగాణ టీపీసీసీ ఓబీసీ కన్వీనర్, బీవీజీ ఫౌండేషన్ చైర్ పర్సన్ సునీత సంపత్



**తాండూరు పిబ్రవరి 2(జనంసాక్షి) :** రక్త మైసమ్మ చల్లని చూపులు నిరంతరం పట్టణ ప్రజలపై ఉండాలని తెలంగాణ టీపీసీసీ ఓబీసీ కన్వీనర్, బీవీజీ ఫౌండేషన్ చైర్ పర్సన్ సునీత సంపత్ పేర్కొన్నారు. ఆదివారంతాండూరు పట్టణం నెహ్రూ గంజ్ మర్రిచెట్టు కూడలిలో వెలసిన రక్త మైసమ్మ జాతరలో తెలంగాణ టీపీసీసీ ఓబీసీ కన్వీనర్ మరియు బీవీజీ ఫౌండేషన్ చైర్ పర్సన్ సునీత సంపత్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా తెలంగాణ టీపీసీసీ ఓబీసీ కన్వీనర్ మరియు బీవీజీ ఫౌండేషన్ చైర్ పర్సన్ సునీత సంపత్ మాట్లాడుతూ తలపెట్టిన కార్యక్రమాల్లో విజయాలు అందించే విధంగా దీవించమ్మా అంటూ వేడుకున్నారు. అమ్మవారి దీవెనలతో వ్యాపారవేత్తలు దినదిన అభివృద్ధి చెందాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలు పటిస్తూ తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్దలు,యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కెసిఆర్ ను కలిసిన పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 2(జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ని ఆదివారం మర్యాద పూర్వకంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మరియు రితేష్ రెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా పలురాజకీయ విషయాలపై చర్చించినట్లు పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని పేర్కొన్నారు.





# విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవరుచుకోవాలి

- ప్రజాకవి, సీనీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్
- శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ సామా అశోక్ రెడ్డి

**బోడుప్పల్-జనంసాక్షి :** విద్యార్థులు విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవర్చుకొని సమాజానికి కుటుంబానికి దేశ పురోగతిలో ఉత్తమ పౌరులుగా భాగస్వాములై దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ప్రజాకవి గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ అన్నాడు.. ఉప్పల్ బస్ డిపో, బోడుప్పల్ లో గల శ్రీ చైతన్య హైస్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకలను ఫీర్జాదిగూడ కార్పొరేషన్ లోని శ్రీ పలని కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిట్టపల్లి సురేందర్ ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులే మొదటి గురువులని అన్నారు. విద్యార్థులు దేశ పురోగతిలో ఉత్తమ పౌరులుగా భాగస్వాములై దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కలల ప్రపంచంలో మొబైల్ ఫోన్ యొక్క మంచి చెడులను తన పాడుతూ చక్కగా వివరించారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని మిట్టపల్లి సురేందర్ అభినందించారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా దినదిన అభివృద్ధి చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు సకల వసతులు కల్పిస్తూ విద్యార్థుల యొక్క భవిష్యత్తు పురోగతి కోసం చదువుతోపాటు ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అన్ని రంగాలలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో శ్రీ చైతన్య పాఠశాల ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమా లలో కాంతారా, చంద్రముఖి, శివతాండవం, శ్రీ గణేష్ ప్రదర్శనలతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన బోనాలు బతుకమ్మ సంక్రాంతి దేశభక్తి, నృత్యాలతో వార్షికోత్సవంలో ఆహుతులకు కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ సామ శోభారాణి, డైరెక్టర్ అభిషేక్ రెడ్డి, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులుపాల్గొన్నారు.







# విజయపురి కాలనీ వెల్ఫేర్‌లో ఫిజియోథెరపీ సెంటర్






## ప్రారంభించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాకలోని విజయపురి కాలనీ వెల్ఫేర్ లో ఫిజియోథెరపీ సెంటర్ ను ప్రారంభించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, విజయపురి కాలనీలోని మీ సేవా బిల్డింగ్ కమ్యూనిటీ హాల్-1లో ఉచిత ఆర్థోపెడిక్ కన్సల్టేషన్‌ల ప్రారంభోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించింది. కాలనీ వాసులు డిప్యూటీ మేయర్ దృష్టికి రోడ్లు, వీధిలైట్లు, మొత్తం మౌలిక సదుపాయాలు వంటి కీలక అంశాలు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఉన్న మీ సేవా ప్రాంగణంలో బస్తీ దవాఖాన, సీనియర్ సిటిజన్ సెంటర్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదిస్తానని ఆమె సంఘానికి హామీ ఇచ్చారు. అలాగే ఉచిత కన్సల్టేషన్ చొరవకు ఎంబిబిఎస్ డాక్టర్ ఆర్థో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎ. కృష్ణ మోహన్ రావుకి ధన్యవాదాలు అని తెలిపారు. ఈ చొరవ నెలలో ప్రతి మొదటి ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత ఆర్థోపెడిక్ సంప్రదింపులను వాగ్దానం చేస్తుంది. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు కోరారు. హాజరైన ఫిజియోథెరపీ సెంటర్ కమిటీ సభ్యులు అధ్యక్షుడు వి.నాగేశ్వర్ రావు, వైస్ ప్రెసిడెంట కావూరి నరసింహారావు, కార్యదర్శి ఎన్.కె. జై సుందర్, కార్యనిర్వాహక సభ్యులు వామన్ రావు, డాక్టర్ ఇందిర, అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు-వేల గొంతులు బహిరంగ సభ గోడపత్రిక విడుదల

- ఫిబ్రవరి 7న హలో మాదిగ-చలో హైదరాబాద్
- గోడపత్రికను విడుదల చేసిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి ఫిబ్రవరి02(జనంసాక్షి):** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుపరిచి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ,మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక బహిరంగ సభ గోడపత్రికను మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,రాష్ట్ర నాయకులు రామచందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతుగంటి కృష్ణ మాదిగ,మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ లతో కలిసి రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గోడ పత్రికను విడుదల చేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును శిరసా వహించి ప్రభుత్వం వెంటనే మాదిగలు, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ చేసే న్యాయమైన ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చౌటి విజయ్ మాదిగ,పోతుగంటి శ్రీకాంత్ మాదిగ,సొల్లు సుధాకర్ మాదిగ,పోతుగంటి కుమార్ మాదిగ,నరసింహ మాదిగ,మీసాల మధు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిగూడ గ్రామంలో ఏపీఎల్

# సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**యాచారం, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) :** మండలం అయ్యవారి గూడ గ్రామ ప్రభుత్వ ఉద్యోగస్తులు మరియు రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ నక్క మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐపీఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి మానసికొల్లాసానికి ఉపయోగపడతాయని గ్రామంలోని క్రీడాకారులు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు అదేవిధంగా టోర్నమెంట్‌కి స్పాన్సర్‌గా నిలిచిన రామకృష్ణ, మహేందర్, ప్రభుత్వ ఉద్యోగస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ల బాలశివుడు, యాచారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయ ప్రకాష్, ఎల్మటి వెంకట్‌రెడ్డి, భరత్‌రెడ్డి, లింగం, శేఖర్, కార్తీక్, నిషాంత్, ఆయాన్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ నక్క మహేందర్, కెప్టెన్‌లు నరసింహ, శ్రీనివాస్, శివరాజ్, మురళీ, కరుణాకర్ రెడ్డి, బుగ్గ రాములు గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జగద్గురు రాములు జన్మదిన మహోత్సవ వేడుకలు

**కొడంగల్, ఫిబ్రవరి 02(జనం సాక్షి):** శ్రీ గీత జ్ఞాన గురు భక్త మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు రాములు గారి జన్మదిన మహోత్సవ వేడుకలు కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం చిల్ముల్ మైలారం గ్రామములో ఘనంగా శాంతి యజ్ఞములు ,గీత జ్ఞాన యజ్ఞములు. ప్రారంభమయ్యాయి.మూడు రోజులు కార్యక్రమంలో భాగంగా శ్రీ కృష్ణ భగవాన్ ఆలయం నిర్మాణం ప్రారంభోత్సవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు రామాబ్రహ్మానంద స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవాన్ ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవం నిర్వహించారు. కార్యక్రమములో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

### వివిధ పార్టీల నాయకులు

**తాండూరు పిబ్రవరి 2(జనంసాక్షి) :** పట్టణంలోని వినాయక కన్వెన్షన్‌లో ఆదివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్యవిట్టల్ నాయక్ ముద్దుల కుతురు వర్త్య ప్రశాంతి సురేష్ వివాహ వేడుకలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి తనయుడు యువ నాయకుడు పట్నం రినీష్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా పలువురు ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు, బంధువులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి,నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెపల్లి మాజీ సర్పంచ్ పట్లోళ్ళ బల్వంత్ రెడ్డి, యువ నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

## వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి

# టియుటిఎఫ్ అభ్యర్థిగా జంగిటి కైలాసం

**హయత్ నగర్, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) :** వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి బరిలో టియుటిఎఫ్ అభ్యర్థిగా టియుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, సంఘ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జంగిటి కైలాసం ని ప్రకటిస్తూ నేడు రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు అధ్యక్షతన గణేష్ మండపం, పి,టి కాలనీలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జంగిటి కైలాసంకి మద్దతు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ధార గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ, శోభారాణి, సంయుక్త కార్యదర్శి సయ్యద్ రూహీ, రాష్ట్ర కార్యదర్శులు జ్ఞానేశ్వర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి.రాజు, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.బిక్షపతి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కడెం సోమయ్య, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. బాబూలాల్ నాయక్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి

# ఒకరు మృతి, మరో ఇద్దరికీ గాయాలు



**శామీర్ పేట (జనం సాక్షి ) :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి యువకుడు మృతి చెందగా మరో ఇద్దరు యువకులు గాయాలైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆదివారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన మధు, మణిదీప్, బన్నీలు కలిసి మణిదీప్ ద్విచక్ర వాహనంపై మూడు చింతలపల్లికి వెళ్లి వస్తుండగా కేశవరం మూలమలుపు బంగారు గుట్ట శివాలయం వద్దకు రాగానే బన్నీ నడిపిస్తున్న ద్విచక్ర వాహనము అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో బన్నీ(19) అక్కడికక్కడే మృతి చెందగా మధు(22), మణిదీప్(21)లకు గాయాలు అయ్యాయి. గాయాలైన మధు, మణిదీప్‌లను చికిత్స నిమిత్తం ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## "శుభమస్తు" బ్యాంకెట్ హాల్‌ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 02 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం డివిజన్ మహదేవ్ పురంలో కోటగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శుభమస్తు" బ్యాంకెట్ హాల్‌ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ , కార్పొరేటర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి కోసం ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నరసింహ, టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టియుడబ్ల్యూజే ఐజేయు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజ్, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, యువ నాయకులు కొలుకుల జైహింద్, జగద్గిరి గుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు మూసా ఖాన్, చిన్నా చౌదరి, మల్లేష్, శశిధర్, ఇమ్రాన్, అసిఫ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన ఉప్పల్ ఎంఎల్ఏ బండారి



**ఉప్పల్ ఫిబ్రవరి 2 ( జనం సాక్షి) :** ఎర్రవెల్లిలోని తన నివాసంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబ సమేతంగా కలిసి. ఈ నెల 15 వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

### ఫిబ్రవరి 7న వేల గొంతుకల లక్ష డప్పుల కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ

**కొడంగల్ ,ఫిబ్రవరి 02 (జనం సాక్షి) :** కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం నాస్కన్ పల్లి గ్రామములో ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న వేల గొంతుకల లక్ష డప్పుల భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్కన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అంజి మాదిగ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాలు నాస్కల్ పల్లి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మైలారం శీను మాదిగ, మధు మాదిగ ,గ్రామస్తులు సురేష్ మాదిగ కృష్ణ మాదిగ, కాశీనాథ్



మాదిగ, వెంకటేష్ మాదిగ ,కృష్ణ మాదిగ, శ్రీను మాదిగ, శేఖరప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## శ్రామిక నగర్ కాలనీ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :**

మౌలాలి డివిజన్ పరిధిలోని శ్రామిక నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని స్రామిక నగర్ లో ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటుచేసిన శ్రామిక నగర్ కాలనీ ముఖద్వారాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కాలనీలో పాదయాత్ర చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. శ్రామిక నగర్ కాలనీలో ఉన్న సుమారు 18 వందల గజాల స్థలంలో రాళ్లు గుట్టలు ఉన్నాయని వాటిని తొలగించి కాలనీ అభివృద్ధికి పార్కు, కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని శ్రామిక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రణాళికబద్ధంగా పార్కు స్థలం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమీరుద్దీన్, భాగ్యనందరావు, సందీప్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మొహమ్మద్ గౌస్ భాయ్, అబ్దుల్ హమీద్, కొంతం శ్రీనివాసరావు, హేమంత్ కుమార్, అబ్దుల్ రెహమాన్, షేక్ కరీం, కొండయ్య, రామ్ రెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయింపులో తెలంగాణ రాష్ట్రం వైపు చిన్న చూపు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్

**బషీరాబాద్,ఫిబ్రవరి 2 (జనం సాక్షి) :** బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంటు తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయింపులో చిన్న చూపు చూస్తుందని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బడ్జెట్లో రాష్ట్ర ప్రస్తావన లేకపోవడం తీవ్ర అన్యాయం, ఎన్నికలుంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు గుర్తుకొస్తారా,ఎన్నికలు ఉన్నాయనే బీహార్ రాష్ట్రానికి అధిక బడ్జెట్లో ప్రాధాన్యం ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం కేంద్ర మంత్రులు నిద్రపోతున్నారని, ఎంపీలు సాధించిన ఘనకార్యం ఏమిటో ప్రజలకు చెప్పాలన్ని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని,రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు.



## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

### మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్

**శామీర్ పేట్ ( జనంసాక్షి ) :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ కు తీరని అన్యాయం చేసిందని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే కేటాయింపులు చేసి ఎన్డిఏ భాగస్వామ్య రాష్ట్రా లకే నిధులు కేటాయించడం శోచనీయమన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ రాష్ట్రం వాటా 5 శాతం ఉన్నా నిధులు మాత్రం కేటాయించలేదన్నారు. పన్నుల రూపంలో 26 వేలకోట్ల రూపాయలు కేంద్రానికి వెళ్లినా రాజకీయ కారణాలతోనే చిన్నచూపు చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు గా ఉన్నా తెలంగాణకు అన్యాయం జరిగిందని తెలంగాణ ప్రజలకు మోదీ సర్కార్ ద్రోహం చేసిందని మండి పడ్డారు. మా విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదు, కేంద్రం తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేయడం సరైన విధానం కాదని ఆయన అన్నారు.

## దుద్యాల మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలు కేటాయింపు




**బొంరాస్ పేట, ఫిబ్రవరి 2 (జనం సాక్షి):** ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన దుద్యాల మండలానికి ఏడు ఎంపిటిసి స్థానాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన వివరాలు కార్యాలయ నోటీస్ బోర్డ్ పై అతికించారు. దుద్యాల -1, దుద్యాల -2 పరిధిలోకి దుద్యాల-2,అల్లిఖాన్ పల్లి, ఆలేడు, చిల్ముల్ మైలారం ఎంపీటీసీ స్థానం పరిధిలో చిల్ముల్ మైలారం,చెట్టుపల్లి తండా,నాజ్ ఖాన్ పల్లి,ఎక్కచెరువుతాండ,సత్తర్ కుంటతాండ గ్రామాలు, కుదురుమళ్ళ ఎంపీటీసీ స్థానానికి కుదురుమల్ల, సంగాయిపల్లి గ్రామాలు, హకీంపేట్ ఎంపీటీసీ స్థానానికి హకీంపేట, రోటిబండ తండా,ఈర్లపల్లి, లగచర్ల ఎంపిటిసి స్థానానికి లగచర్ల, గౌరారం, హంసాన్పల్లి,సాగారంతండా,సంత్రకుంట తాండ గ్రామాలు, పోలేపల్లి ఎంపీటీసీ స్థానానికి పోలేపల్లి గ్రామాలను కేటాయించారు. తుది జాబితాను నేడు విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

# పెళ్లికూతురుకు పుస్తే మెట్టెలు అందజేసిన నవీన్ గుప్తా

**శివ్వంపేట ఫిబ్రవరి 2 జనంసాక్షి :** మండల పరిధిలోని శబాష్ పల్లి గ్రామానికి చెందిన గుండె సునీత కూతురు భవాని వివాహం ఆదివారం జరిగింది. శబాష్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు స్పందించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వివాహానికి ముందే పెళ్లికూతురు ఇంటికి తన అనుచరుల ద్వారా పుస్తె మెట్టెలను పంపించి పార్టీ స్థానిక నాయకులు జోడు సత్యనారాయణ, అయ్యగారి యాదగిరి చేతుల మీదుగా పెళ్లికూతురుకు పుస్తె మెట్టెలను అందజేశారు. అయితే తమ కూతురు వివాహానికి పుస్తె మట్టెలు అందచేసిన నవీన్ గుప్తా కు పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, సీనియర్ నాయకులు అయ్యగారి



యాదగిరి, అయ్యగారి ప్రశాంత్, అయ్యగారి నర్సింలు, గంటా నర్సింలు, వినోద్, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఉప్పల్లో అగ్ని ప్రమాదం



**ఉప్పల్ ఫిబ్రవరి 2(జనంసాక్షి):** ఉప్పల్ భాగాయత్ శిల్పరామం సమీపంలో మూర్పి కంపర్ట్ ప్రైవేటు లిమిటెడ్ లో( మ్యాట్రెస్సె డీలర్స్) అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో పత్తి సంబంధించిన పరుపులు,పిల్లో ఇతర ఆఫీస్ సంబంధించిన వస్తువులు .కొన్ని ముఖ్యమైన ఫైల్స్ అగ్ని కి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో ఎవరికి ఏలాంటి ప్రాణా నష్టం జరగలేదు. ఎంత నష్టం వాటిల్లింది అని ఒక అంచనాకు రాలేదు. మూడు అగ్నిమాపక యంత్రాల సహాయంతో మంటలు ఆర్పుతున్నారు. ఈ ఘటన షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్టుగా తెలుస్తుంది ..ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# కొత్వాన్పల్లి చర్చిలో సమయ సూచిక వితరణ

### రేగోడు మండల యువ నాయకులు చెన్నయ గారి చక్రపాణి

**రేగోడు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :**

రేగోడు మండల పరిధిలోని కొత్వాన్‌పల్లి చర్చిలో సమయ సూచిక కోసం క్రైస్తవ సోదరుల కోరిక మేరకు రేగోడు మండల యువ నాయకులు చెన్నయ్య గారి చక్రపాణిని అడగడం జరిగిందని చక్రపాణి తెలిపారు. కొత్వన్‌పల్లి క్రైస్తవ సోదరుల కోరిక మేరకు అడిగిన వెంటనే చర్చికి సమయ సూచికను చక్రపాణి తమ టీం సభ్యుల ద్వారా (హ్యాపీ బెల్) బహూకరించడం జరిగిందని తెలిపారు. అడిగిన వెంటనే కాదనకుండా బహుకరించినందుకు క్రైస్తవ సోదరులు ఆనందం వ్యక్తం చేస్తూ చక్రపాణి టీం సభ్యులను అభినందించారు.

